

## జామింగ్..

ఎత్తుకు పై ఎత్తు.. ఎక్కడైనా ఉండేదే. సీసీ కెమెరాలు తమ మొహాల్ని రికార్డు చేయకుండా ఎవరికి వారు వినూత్నమైన చిట్కాలు పాటిస్తున్నారు. మాస్క్ ధరించడం అతి సులువైన మార్గం. కెమెరా కళ్ల నుంచి తప్పించుకోడానికి తిరుగులేని మార్గం. కరోనా ప్రభావం తగ్గిపోవడంతో కొన్ని దేశాలు బహిరంగ ప్రదేశాలలో మాస్కులతో తిరగడాన్ని నిషేధిస్తున్నాయి. కెమెరాల మీదికి లేజర్ కాంతులు ప్రసరింపజేయడం మరో పద్ధతి. బయోమెట్రిక్ సిస్టమ్ కొత్తగా వచ్చినప్పుడు అదో అద్భుతంలా అనిపించింది. రానురానూ అందులోనూ లోపాలు బయటపడ్డాయి. ఓ వ్యక్తి వేలిముద్రలకు నకిలీ చేయడం పెద్ద కష్టమేం కాదని తేలిపోయింది. ఇదే సూత్రాన్ని పాటించి నకిలీ ముఖాలు తయారుచేస్తే? ఫలానా వ్యక్తి నకిలీ ముఖాన్ని ధరించి వెళ్లి.. ఎవర్నో అయినా హత్య చేస్తే? సాంకేతికత ఎలా స్పందిస్తుంది? అనేది వేయి డాలర్ల ప్రశ్న. ఇలాంటి వక్రమార్గాల్లో నేరస్థులు తప్పించుకోవడం సాధ్యమే. అమాయకుల్ని ఇరికించడమూ సాధ్యమే!

మైన సెక్షన్లు బనాయించవచ్చు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఇది అవరోధమంటూ మానవ హక్కుల ఉద్యమకారులు గొంతెత్తుతున్నారు. ఇప్పటికే చైనాలో ఈ తరహా జులుం మొదలైపోయింది.

### పెరుగుతున్న ప్రాధాన్యం..

ఈ టెక్నాలజీ మన వ్యక్తిగత జీవితాల్లోకి కూడా చొరబడుతున్నది. గోప్యతను మింగేస్తున్నది. అమెరికాలాంటి దేశాలలో ప్రజాప్రతినిధులు పౌర సంబంధాలు పెంచుకోడానికి 'క్లియర్ వ్యూ' లాంటి అప్లికేషన్ల సాయం తీసుకుంటున్నారు. ఓ వ్యక్తి ఎదురుపడగానే.. కెమెరా క్లిక్ చేస్తే చాలు. అతని పేరు, ఊరు, వృత్తి, భావజాలం.. వగైరా సమాచారమంతా తెర మీద ప్రత్యక్షం అవుతుంది. గతంలో కలుసుకుని ఉంటే.. ఎక్కడ కలుసుకున్నదీ చెప్పేస్తుంది. ఇంకేముంది? 'హాయ్ డేవిడ్ ఎలా ఉన్నారు? మనం క్రిస్మస్ సీజన్‌లో ఫలానా హోటల్‌లో జరిగిన పార్టీలో కలుసుకున్నాం కదూ' అంటూ చొరవగా పలకరించొచ్చు. ఎదుటి మనిషి మనసు గెలుచుకోవచ్చు. కాస్త ఇబ్బందికరమైన మనిషి అయితే.. 'సారీ

## కొన్నేండ్ల వెనక్కి..



మీ మొహాన్ని పాతికేండ్లు వెనక్కి తీసుకెళ్లి పసిపిల్లాడిలా, ఇరవై ఏండ్లు వెనక్కి తీసుకెళ్లి ఎల్‌కేజీ విద్యార్థిగా, పదేండ్లు వెనక్కి తీసుకెళ్లి నూనూగు మీసాల యువకుడిగా మార్చే వెసులుబాటు కూడా ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఇదంతా సాధ్యం అవుతున్నది. ఈ సాంకేతికత సినిమాలు, వాణిజ్య ప్రకటనలకు వరంగా మారుతున్నది. దీన్నే డీ ఏజ్డ్ వెర్షన్ అంటారు. ఓ జీవిత బీమా కంపెనీ సచిన్‌ను పాలబుగ్గల పిల్లగాడిని చేసింది.

డేవిడ్! ఓ మీటింగ్‌కు వెళ్లాల్సి ఉంది. మళ్లీ కలుద్దాం. బైబై' అంటూ తప్పించుకోవచ్చు. పిమ్ఐస్ కూడా ఇలాంటిదే.

కాకపోతే, అన్నిసార్లూ సాంకేతికతను విశ్వసించలేం. అప్పట్లో గూగుల్ ఫొటోల నిర్వహణకు సంబంధించి ఓ టెక్నాలజీని అభివృద్ధి చేసింది. బైక్ మీదున్న ఫొటోలన్నీ ఒక చోట, జూలో తీయించుకున్న ఫొటోలన్నీ ఒక చోట, జంతువుల ఫొటోలన్నీ ఒక చోట.. అదే సర్దేస్తుంది. కానీ, నల్లజాతి యువకులను అది మనుషుల్లా కాకుండా.. చింపాంజీల్లా గుర్తించింది. దీంతో, గూగుల్‌కు వర్ణ వివక్ష నెత్తికెక్కిందంటూ మానవ సమాజం గగ్గోలు పెట్టింది. గూగుల్ కూడా వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్ కూడా తన దగ్గరున్న అపార ఛాయాచిత్ర సంపదతో ప్రయోగాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఏ సాంకేతికతలో అయినా.. ఒకటి నుంచి ఐదు శాతం లోపాలకు ఆస్కారం ఉంటుంది. ఆందోళనల సమయంలో వీధుల్లో ఉద్యమకారులే కాదు.. సామాన్య జనమూ ఉంటారు. టెక్నాలజీ ఆ తేడాను గుర్తించలేదు. దీంతో అమాయకులు కూడా పోలీసు కేసుల్లో ఇరుక్కోవాల్సి రావొచ్చు. మన ముఖం... మన హక్కు. మన అనుమతి లేకుండా ఎవరో రికార్డు చేయడం, నిల్వ చేయడం అనైతికం కూడా. ఇది నూటికి నూరుపాళ్లు వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమే అనే వాదన కూడా ఉంది. సేకరణ వరకూ ఒక సమస్య అయితే, ఆ డేటా ఎంతవరకు సురక్షితమన్నది మరో ప్రశ్న. ఆ వీడియోలు పడకూడని చేతుల్లో పడితే.. డీప్ ఫేక్ టెక్నాలజీతో ఎన్ని ఉపద్రవాలు అయినా సృష్టించవచ్చు.. నగ్నంగా నిలబెట్టవచ్చు, నచ్చనివారిని తిట్టించవచ్చు. నిజానికి ఇది గోప్యతకు సంబంధించిన విషయం కూడా. మన అనుమతి లేకుండా మన కదలికల్ని నమోదు చేయడం ఎంత అరాచకం? సాంకేతికత పట్ల అవగాహన, చట్టం గురించి స్పష్టత .. ఈ రెండూ ఉన్నప్పుడే మన ముఖాన్ని మనం రక్షించుకోగలం. అది సాధ్యం కావాలంటే.. మాతృభాష, గణితం, ఫిజిక్స్ వగైరా సబ్జెక్టులతో పాటు పిల్లలకు తమ ముఖాన్ని తాము కాపాడుకోవడం ఎలాగో నేర్పాలి. ఫిన్‌లాండ్ ఇదే చేస్తున్నది. భారత్‌లో జరగాల్సిందే అదే. కానీ మనం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. మన ముఖం విలువ ఏపాటిదో మనకే తెలియడం లేదు. ■

## గుర్తించడం ఇలా..

**డీప్‌ఫేక్.. అచ్చంగా ఫేకే. కానీ అతికించినట్టు కాకుండా, అతికినట్టు ఉంటాయి.. ఆ వీడియోలు, ఫొటోలు. అయినా సరే గుర్తించడం పెద్ద కష్టమేం కాదు. అలా అని సులభమూ కాదు. ప్రతి భాగాన్నీ పరీక్షించుకుంటూ వెళ్తే పట్టేయవచ్చు.**

**1 నుదురు**
అసహజమైన నునుపుదనం లేదా కృతకమైన ముడతలు కనిపించవచ్చు.

**2 పెదాలు**
మాటకు, పెదవుల కదలికకు సంబంధం ఉండదు. జాగ్రత్తగా గమనిస్తే.. అర్థమైపోతుంది.

**3 వెలుతురు**
ఆ ఫొటో లేదా వీడియో చుట్టూ అసహజమైన కాంతి ఉంటుంది.

**4 హావభావాలు**
క్షణక్షణానికి మారుతుంటాయి. అతికించినట్టు అనిపిస్తాయి.